# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం | 9 | జూలై | 2025 | పేజీలు: 7




6

## విపత్తుల నుండి ప్రజారక్షణకు చర్యలు



# సమీకృత కలెక్టరేట్‌లో ప్రతిరోజు ప్రజావాణి

### కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 08 (ప్రజాజ్యోతి)** ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజల సౌకర్యార్థం ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనం గ్రౌండ్ ఫ్లోర్ లో గల జి 3లో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ కంట్రోల్ రూమ్ ను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం. డేవిడ్ ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించడం కాకుండా నూతనంగా ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ లో ప్రతిరోజు వివిధ సమస్యలపై ప్రజలు దరఖాస్తులు అందజేయవచ్చని, సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దరఖాస్తులు సమర్పించిన వారికి రసీదులు అందజేయడం జరుగుతుందని, సమీకృత కలెక్టరేట్ భవనంలో ప్రతి రోజు గ్రీవెన్స్ సెల్ ఉంటుందని, ఈ గ్రీవెన్స్ సెల్ లో సిబ్బందిని నియమించి ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు అనంతరం గ్రీవెన్స్ సెల్ లో 2 దరఖాస్తులు రాగా వాటి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి సంబంధిత మండలాలకు పరిష్కారం కొరకు పంపించారు కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



6

## ప్రకృతి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

కలెక్టర్ రాజర్షి షా

### ఆదిలాబాద్‌లో

## నిషేధిత పురుగుల మందుల విక్రయం

6

- ఒకరి అరెస్ట్, రిమాండ్
- గుడి హత్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
- 30 బాటిళ్లు స్వాధీనం
- ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్



### జీవో 49 రద్దు చేసి ..

# ఆదివాసీ హక్కులను కాపాడాలి



### గవర్నర్‌ను కోరిన మాజీ ఎంపీ సోయం బాపూరావు

**ఆదిలాబాద్ బ్యూరో జులై 8, (ప్రజా జ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కన్జర్వేషన్ పేరి ట జారీ చేసిన జీవో 49 ఆది వాసి హక్కులను కాలరాసే విధంగా ఉందని ఈ జీవోను వెంటనే రద్దుచేసి ఆ ప్రాంతం లో నివసించే గిరిజన, గిరిజనే తరుల కు స్వేచ్ఛ కల్పిం చాలని మాజీ ఎంపీ సోయం బాపూ రావు కోరారు. తెలం గాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకి కలిసి వి నతిపత్రాన్ని అందజేశారు. హైదరాబాదులోని గవర్నర్ నివాస గృహమైన రాజ్ భవన్‌లో ఆదివాసీ నాయకులతో కలిసి గవ ర్నర్ తో ఆదివాసుల సమస్యల గురించి చర్చించారు. కొమురం భీం జిల్లాలోని ఆసిఫాబాద్, కా గజ్ నగర్ డివిజన్ల ను ఏకప క్షంగా టైగర్ కన్జర్వేషన్‌లో

మిగతా 2లో..



## వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి

7

## ఆదివాసీ హక్కులను కాపాడాలి

(మొదటి పేజీ తరువాయి...)



కల పదం వల్ల అడవులు అటవీ భూములను నమ్ముకొని బతికే గిరిజనుల హక్కులకు భంగం వాటిల్లుతుందని అన్నారు. రా ష్ట్ర ప్రభుత్వం పోడు భూముల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు ముందుకు వస్తున్న క్రమంలోజీవో 49 జారీ చేయడం తగదని సూచించా రు. ఇప్పటికే ఈ జిల్లాలో జీవో 49 రద్దు చేయాలని ఆందోళన లు చేస్తున్నారని, దీనివల్ల 33 9 ప్రభావిత గ్రామాల్లో ప్రజలు ఆందోళన చెందుతు న్నారని అన్నారు. ఆదివాసి గిరిజనుల కు న్యాయం చేసేలా హామీ ఇచ్చినట్టు సోయం బాపూ రావు తెలిపారు.గవర్నర్ ను కలిసిన వారిలో మాజీ ఎంపీ సోయం బాపూరావు తో పాటు జాతీయ అఖిల భారతీయ గోం డ్వానా మహాసభ ఉపాధ్యక్షు లు సిడాం అర్జు మాస్టర్,జిల్లా మేడి కురిసేంగా మోతిరాం , రా జ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర కార్యదర్శి పెందూర్ సుధాకర్, రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా కార్యదర్శి మాడవి నర్సింగ్ రా వు, తిర్యాణి మండల సార్ మే డి అడ సాను, మాజీ ఎంపిటి సి ఉప మేడి ఆత్రం లింగు, రాజ్ గోండ్ సేవ సమితి జిల్లా ప్రచార కార్యదర్శి ఆత్రం చంద న్ షా, ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు ఆత్రం రకు , మాన వ హక్కుల జిల్లా అధ్యక్షులు ఆత్రం లింగారావ్ తదితరులు ఉన్నారు.

## పోచమ్మ గుడి ధ్వంసం చేసిన వ్యక్తుల అరెస్టు

### తహసిల్దార్ ముందు బైండోవర్



**బెల్లంపల్లి, జూలై 8 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా బీ బెల్లంపల్లి నియోజ కవర్గంలో తాండూర్ పోలీస్ స్టేషన్ అచులా పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో సోమ వారం రోజున పోచమ్మ దేవాల యాన్ని ధ్వంసం చేసిన ఇద్దరు వ్యక్తు లను అరెస్టు చేయడం జరిగిందని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం గ్రామంలో పోచమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేశారని గ్రామస్తులు ఫిర్యాదు చేయడం జరిగిందని అదే గ్రామానికి చెందిన దాగం మల్లేష్ ,జాడి అశోకులు ఇద్దరు కలిసి అర్ధరాత్రి సమయంలో మధ్యం మత్తులో దేవాలయం చుట్టుప్రక్కల తిరగడం జరిగిందని ఆ సమయంలోనే గుడి లోని విగ్రహాలను ధ్వంసం చేయడం జరిగిందన్నారు .ఆ ఇద్దరినీ అరెస్టు చేసి, అనంతరం వారిద్దరిని స్థానిక తహసిల్దార్ ముందు బైండోవర్ చేసాము.

## భర్త మోసంపై భార్య మౌన పోరాటం



**చెన్నూరు, జూలై 8(ప్రజాజ్యోతి):** పెళ్లి చేసుకొని తన భర్త మొహం చాటేస్తున్నాడంటూ న్యాయం కోసం ఓ మహిళ భర్త ఇంటి ఎదుట మహిళా సంఘంతో కలిసి నిరసన వ్యక్తం చేసిన ఘటన చెన్నూరు పట్టణ కేంద్రంలో చోటు చేసు కుంది. పట్టణానికి చెందిన కుడికాల మధు అనే వ్యక్తి బట్టల షాపు నిర్వహి స్తుండగా, బట్టలు కొనేందుకు వెళ్లిన తనకు మాయ మాటలు చెప్పి లొంగదీసుకొని గత నాలుగేళ్ళ క్రితమే పెళ్లి చేసుకొని నేడు మొహం చాటేస్తున్నాడని భాదితురాలు సౌమ్య ఆవేదన వ్యక్తం చేసింది. మధుకు ఇదివరకే పెళ్లి అయి భార్యా ఇద్దరు పిల్లలు ఉండగా, అతని భార్యకు విడాకులు ఇస్తానని నమ్మబలికి నాతో కాపురం చేశాడని, కానీ అతని భార్యకు విడాకులు ఇవ్వకుండానే నన్ను మోసం చేస్తున్నాడని, తల్లిదండ్రులు లేని తనను మధుతో పెళ్లి అయిన కారణంగా బంధువులు కూడా ఇంటికి రానివ్వడం లేదని, నాకు మరో దారిలేక న్యాయం కోసం భర్త ఇంటి ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్నట్లు ఆమె గోడు వెళ్ళబోసుకుంది. పోలీసులకు విషయం తెలుసుకుని సంఘటనా స్థలానికి పోలీసులు వచ్చి భాదితురాలికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. బట్టల కొనేందుకు వెళ్తున్న మహిళల పట్ల అట్టి షాపు యజమాని వ్యవహారశైలిపై స్థానికంగా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.

## మంచిర్యాల జిల్లాలో ముగ్గురు సీఐల బదిలీ

**బెల్లంపల్లి, జూలై 8(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో ముగ్గురు సీఐలను బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ ఎన్.దేవయ్యను తాండూరు సర్కిల్కు బదిలీ చేశారు. ప్రస్తుతం తాండూరు సీఐగా విధులు నిర్వహిస్తున్న కన్నం కుమారస్వామికి ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మధిర సర్కిల్ కేటాయించారు. బెల్లంపల్లి రూరల్ సీఐగా పనిచేస్తున్న అఝ్జలుద్దీనను మల్టీజోన్ వన్1లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

### ఇందిరా సౌర గిరిజల వికాసం కొరకు

# మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి జులై 08 ( ప్రజా జ్యోతి ):** కొమురం భీం జిల్లాలో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం అమలు కొరకు మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా ఆదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి, కాగజ్ నగర్ డివిజనల్ అటవీ శాఖ అధికారి సుశాంత్ బోబడే లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనుల కొరకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పోడు పట్టాలు కలిగిన అర్హత గల రైతులకు ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం క్రింద మొదటి విడతలో అర్హులైన పోడు పట్టా భూములలో సాగునీరు అందించడం కొరకు బోర్లను, వ్యవసాయ బావులను మంజూరు చేసి సౌర విద్యుత్ అందించడం జరుగుతుందని తెలిపారు. రెండున్నర ఎకరాలు కలిగిన అర్హులైన రైతులకు బోరు సౌకర్యం, రెండున్నర ఎకరాల లోపు ఉన్న రైతులు ఉంటే ఇద్దరు రైతులకు కలిపి బోర్లు, బావిని నిర్మించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 5 విడతలుగా కార్యక్రమం ఉంటుందని, అటవీ శాఖ నుండి ఎలాంటి అడ్డంకులు ఉండవని, ఈ పథకం అమలు కొరకు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి నివేదికలు అందిం చాలని తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన రైతులు అధిక ఆదా యం వచ్చే పంటలు సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు గ్రామపంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కేటాయించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని తెలిపారు. అనం తరం మండలాలను చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షిం చారు కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు జిల్లా ఉద్యానవన అధికారి నదీమ్, మిషన్ భగీరథ ఈ. ఈ. సిద్ధిక్, విద్యుత్ శాఖ ఎస్. ఈ. శేష రావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకే ..

## రోడ్డు మరమ్మత్తులు

### దేవేందర్ రావు, సీఐ చెన్నూరు



**చెన్నూరు, జూలై 8(ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదలను నివారించేందుకే పాడై పోయిన రోడ్డు మరమ్మత్తులు చేయించినట్లు సీఐ దేవేందర్ రావు తెలిపారు. పట్టణ సమీపంలో గల బతుకమ్మ వాగు వద్ద జాతీయ రహదారి పాడై భారీ గుంతలు ఏర్పడగా మంగళవారం రోజున ఆయన మరమ్మత్తులు నిర్వ హించారు. ప్రతీ ఏటా వర్షాకాల నేపథ్యంలో బతుకమ్మ వాగు అప్రోచ్ రోడ్డు దుబ్బతిని వాహనాల రాకపోకలకు తీవ్ర అవస్థలు ఏర్పడుతున్నా సంబ ంధిత అధికారులు పట్టించుకోవడం లేదని, ప్రజల ఇబ్బందులను గమనించి రోడ్డు మరమ్మత్తులు చేయించిన పోలీసుల తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## సిరికొండలో

## మహిళా శక్తి సంబురాలు



**సిరికొండ జులై 8, (ప్రజాజ్యోతి):** సిరికొండ మండల కేంద్రములో మంగళవారం మహిళా శక్తి సం బురాలు జరుపు కున్నారు. మండలములో సిరికోండ మ హిళా మండల సమాఖ్య" లో ఇందిరా మహిళా శక్తి సంబు రాలు ఘనంగా జరుపు కున్నా రు. మండలములోని వివిధ గ్రా మ సంఘాలలో చిరు వ్యాపా రాలు చెస్తున్న సంఘ సభ్యు లకు మండల సమాఖ్య తరు పున సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అద్యక్షు రాలు లక్ష్మి, కార్యదర్శి నర్సుబాయి, కొశాధికారి లక్ష్మి, ఏపిఎం సంతోష్, సిసిలు, వి ఒ ఏ లు పాల్గొన్నారు.

# మరణం లేని మహానాయకుడికి జోహార్లు

### కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి




**ఆదిలాబాద్ బ్యూరో జులై 8, (ప్రజాజ్యోతి):** ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహోన్నత నా యకుడు, మానవతావాది, డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి ని ఎన్నటికీ మరిచి పోలేమని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మావల లోని ఆయన నివాసంలో ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ము ఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘ నంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జోహార్ వై ఎస్ ఆర్ అంటూ నినాదాలు చేస్తూ అయన చేసిన సేవలను కొని యాడారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వై.యస్.ఆర్.ఆనాడు ప్రజల కోసం అనేక సంక్షేమ పథకా లను ప్రవేశపెట్టి, సామాజిక న్యాయ పరిరక్షణకు మార్గదర్శ కుడిగా నిలిచారని కొనియాడా రు. పేదవాడి సంక్షేమమే మూ లసూత్రంగా, రైతన్న అభివృద్దే ధ్యేయంగా ఉమ్మడి ఆంధ్రప్రదే శ్ పురోగతే లక్ష్యంగా పనిచేసి న మహానేత ఆయన అని గు ర్తుచేశారు. రైతులకు ఉచిత విద్యుత్ , విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, పేదలకు ఆరోగ్యశ్రీ తో ఉచిత వైద్యం, 108 సేవలు, రూ.2 కే కిలో బియ్యం, రైతుల పొలాలను తడిపేందుకు జలయజ్ఞం వంటి పథకాలతో ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని అన్నారు. యువత రాజకీయాల్లో ఆయనను ఆద ర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మావల మండ ల అధ్యక్షులు ధర్మపురి చంద్ర శేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగ రాజు, అసెంబ్లీ యూవజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సామా రూపేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్, కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, యుభజన కాంగ్రెస్ టౌన్ ఉపాధ్యక్షులు రంజిత్ రెడ్డి, మావల మండల వర్కింగ్ ప్రెసి డెంట్ కోడూరుపాక సురేష్, ఎన్ ఎస్ యు మండల అధ్య క్షులు గౌతమ్, ఆఫ్సార్ ఖాన్, రెండ్ల రాజన్న, వెంకటేష్, దినే ష్, అక్షయ్ తదితరులు పాల్గొ న్నారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి

- ప్రజా సమస్యలను పూర్తిగా గాలికి వదిలేసిన ప్రభుత్వం
- సవాళ్లు, ప్రతి సవాళ్ల తో కాల యాపన
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్




**ఆదిలాబాద్ బ్యూరో జులై 8, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీల నేతలు ఒక పథకం ప్రకారం ప్రజలను త ప్పుదోవ పట్టించే కుట్రలు ప న్నుతున్నారని, ప్రజా సమస్య లను పూర్తిగా గాలికి వదిలేసి, ఎత్తుకు పై ఎత్తులు సవాళ్లు వేసుకుంటూ కాలయాపన చేస్తున్నారని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించా ్. రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ ఎస్ పార్టీలో నేతలు వ్యవహ రిస్తున్న తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ లు రెండు కూడా ఈ రాష్ట్రంలో ప్ర జా సమస్యలు చర్చకు రావద్ద ని ప్రజా సమస్యలను పక్కదా రి పట్టించే విధంగా రాజకీయ సవాళ్లతో ఒకరిపై ఒకరు విమ ర్శించుకుంటున్నారనిఅన్నారు. ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి మాట్లాడుతూ తెలంగాణ శాసనసభకు నరేంద్ర మోడీ వస్తాడా, కిషన్‌రెడ్డి వస్తాడా చర్చిస్తామని అంటు న్నారని, తాము స్పష్టంగా అప్పుడే అడిగాము కూలిన కాళేశ్వరం ఏమైందని, ఫోన్ ట్రైపింగ్ వ్యవహారం ఏమైందని, కాళేశ్వరంలో అక్రమంగా సంపాదించిన సొమ్మంతా విదేశా లకు వెళ్ళిందని గతంలో మీరు సిబిఐ విచారణ గురించి మా ట్లాడారు అది ఏమైందని అడి గామని అన్నారు. ఆరోజు ప్ర భుత్వం శాసన సభలో సమాధానం చెప్పకుండా నువ్వు ఏడ్చి నట్టు నటించు, నేను కొట్టినట్టు నటిస్తా అంటూ ఇరు పార్టీలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి స్వయంగా శాసనసభ సాక్షిగా చెప్పారని, కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుంది అని అన్నారు. ఇతర మం త్రులు చెబుతూ ఈ రోజు కేంద్ర ప్రభుత్వం నయా పై సా ఇవ్వడం లేదు అనడం ఇం దులో ఏది నిజం చెప్పాలని డిమాండ్ చేశారు. అసలు మంత్రి వర్గంలోని ఇంత తేడా ఉంటే ఎట్లా ఈ రాష్ట్రాన్ని పరి పాలి స్తుందో వాళు సమాధానం చె ప్పాలని డిమాండ్ చేశారు. ఏ మైంది మీ హామీ ప్రతి మహిళకు 2,500 రూపాయలు ఇచ్చి న హామీ, ఏ ఒక్క మహిళకు అయినా 2500 మీరు ఇచ్చా రా కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని అన్నారు.కళ్యాణ లక్ష్మికి లక్ష రూపాయలు సరి పోతలేదు కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వస్తే ప్రతి బిడ్డకు తు లం బంగారం అదనంగా పెడ తాము అన్నారు, ఏమైంది నీ తులం బంగారం పెళ్లి చేసుకు న్న జంటలకు, తల్లిదండ్రులకు మీరు సమాధానం చెప్పాలని అన్నారు. డిగ్రీ చదువులు చదివే యువతులకు స్కూటీలు ఇ స్తామన్నారు, ఎస్సీ ఎస్టీ మహి ళలకు విద్యా బరోసా పేరు మీద ఐదు లక్షల స్కాలర్షిప్ ఇస్తా మన్నారు కానీ ఐదు లక్షలు పె ట్టిపోయినాయో తెలియదు కానీ కనీసం ఫీజు రియంబ ర్స్మెంట్ కూడా ఇవ్వలేని దుస్థి తిలో ఈ ప్రభుత్వం ఉందని అన్నారు. సవాళ్లు ప్రతి సవా ళ్లు పక్కన పెట్టి ప్రజాసంక్షేమం పై దృష్టి పెట్టవలసిందిగా, శాస నసభను సమావేశ పరచ వల సిందిగా భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. బిజెపి నాయకులు లాలామున్నా, మయూర్ చంద్ర, జోగు రవి, ఆకుల ప్రవీణ్, విజయ్ కుమార్, రాజేష్, కరుణాకర్ రెడ్డి, ర మేష్, శ్రీనివాస్ పా ల్గొన్నారు.

# శాంతినగర్ లో ఆషాడమాసం సంబరాలు

**ఆదిలాబాద్ టౌన్, జులై 8, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శాంతినగర్ మంగళవారం ఆ షాడమాసం సంబురాలు ఘ నంగా జరుపుకున్నారు. స్థానిక పోచమ్మ గుడిలో మహి ళలు ప్రత్యేక పూజలు చేస్తూ పోచమ్మ తల్లికి కుంకుమార్చన, గా జులు వేసుకోవడం, చేతులకు మెహందీ వేసుకొని భక్తి శ్రద్ధల తో ఆ పోచమ్మ తల్లిని కొలు స్తూ పూజించారు. ప్రత్యేక భక్తి పాటలు పాడుతూ ఉత్సాహం గా, భక్తి శ్రద్ధల తో ప్రత్యేక పూ జలు చేశారు. ప్రజలు సుఖ సం తోషాలతో, పాడి పంటలు బా గా పండి, ఎలాంటి వ్యాధులు సోకకుండా ఆనందోత్సాహాల మధ్య ఆరోగ్యంగా గడపా లని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో శాంతినగర్ కాలనీకి చెంది న మహిళలు పెద్ద ఎత్తున పా ల్గొన్నారు.



# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు




**ఆదిలాబాద్ బ్యూరో, జులై 8, (ప్రజా జ్యోతి):** ప్రజానాయకుడిగా వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారని కాంగ్రెస్ సీని యర్ నాయకులు, మాజీ ము న్సిపల్ చైర్మన్ దిగంబర్ రావు పాటిల్, కాంగ్రెస్ పార్టీ పట్టణా ధ్యక్షుడు గుడిపల్లి నగేష్ అ న్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జ యంతిని పురస్కరించుకుని ఆ దిలాబాద్ పట్టణం లోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాల యంలో కాంగ్రెస్ శ్రేణులు జ యంతి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. పెద్ద సంఖ్యలో హాజరైన స్థానిక పార్టీ నాయకులు, కార్య కర్తలు వైఎస్ ఆర్ చిత్ర పటాని కి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ముఖ్య మంత్రిగా,ఉమ్మడి రాష్ట్రం తో పాటు నాయకుడిగా కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలను స్మ రించుకున్నారు. నాడు ఆ మ హనీయుడు ప్రవేశ పెట్టిన అనే క ప్రజాసంక్షేమ పథకాలను ఆదర్శంగా తీసుకుని అనంతర ప్రభుత్వాలు వాటిని కొనసాగి స్తున్నాయన్నారు.ఆదిలాబాద్ కు రిమ్స్ తో పాటు పలు ప్రాజె క్టులు తీసుకొచ్చిన ఘనత వైఎ స్ ఆర్ దే నని గుర్తు చేసుకు న్నారు. ఆయన పాలనలో ని స్వార్థత, పేదలకు మంచి చే యాలన్న సంకల్ప బలం తో ప్రజాసేవలో అనేక సంస్కరణ లతో నూతన అధ్యాయాన్ని లిఖించిన మహానేత అని కొని యాడారు.. రైతుల సంక్షేమం, మ హిళాభ్యున్నతి, విద్యా, వై ద్యారోగ్య రంగాల్లో విప్లవాత్మక మార్పులతో ప్రజల మేలుకోరి పాలన సాగించిన మహనీయు డని అన్నారు. ఆయన ఆలోచ నా విధానాలు కార్యాచరణ రా ష్ట్ర ప్రగతికి బీజం వేశాయని తెలిపారు. యావత్ కాంగ్రెస్ పార్టీ ఆయన్ను గర్వంతో స్మరిం చుకుంటుందని,యావత్తు దేశం ప్రజా నాయకుడిగా గుర్తుంచు కుంటుందని పేర్కొన్నారు. ఆ యన ఆశయాలకు అనుగుణం గా ప్రతీ ఒక్కరూ నడుచుకోవా లని సూచించారు. ఈ కార్యక్ర మంలో డీసీసీ వర్కింగ్ ప్రెసి డెంట్ భూ పెల్లి శ్రీధర్, గిమ్మ సంతోష్, కాంగ్రెస్ పార్టీ ఆదివా సీ జిల్లా అధ్యక్షులు సెడ్మకి ఆ నంద్ రావు, నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, బండి దేవిదాస్ చా రి, దాసరి ఆశన్న, ఎల్మారామ్ రె డ్డి, సోమ ప్రశాంత్, మహేంద ర్, అశోక్, జాదవ్ శ్రవణ్ నా యక్, సంజయ్ రెడ్డి, నిమ్మల గౌతమ్ రెడ్డి, అంజద్ ఖాన్, తో ఫిక్, పొచ్చన్న, అతిక్ ఉర్ ర హమాన్, ఇర్ఫాన్, శ్రీలేఖ ఆ దివాసీ, షబానా, జ్యోతి తది తరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**లక్ష్మణ చాంద, జూలై 8 (ప్రజాజ్యోతి) :** లక్ష్మణ చాంద మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రోజున ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సోమ బీంరెడ్డి, ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని 117 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఓడ్నాల రాజేశ్వర్, ఆత్మ కమిటీ అధ్యక్షులు రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సమ్మెట రవి, తహసిల్దార్ సరిత, కాంగ్రెస్ నాయకులు బిట్లింగు రజనీకాంత్, సుభాష్, రమణ కాంగ్రెస్ కార్యకర్తలు , లబ్ధిదారులు అధికారులు పాల్గొన్నారు

# పల్లె ప్రకృతి వనం హద్దులు చూపించాలి

## తహసిల్దార్‌కి వినతి పత్రం



**లక్ష్మణచాంద, జూలై 8 (ప్రజాజ్యోతి) :** మండలంలోని బోరిగాం గ్రామంలో గల పల్లె ప్రకృతి వనం భూమి కబ్జాకు గురైందని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణల కారణంగా మంగళవారం రోజున నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటెల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్ ఆధ్వర్యంలో తహసిల్దార్ సరితకు వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనంకు 3 ఎకరాల 20 గుంటల భూమిని కేటాయించడం జరిగిందని అట్టి భూమికి సంబంధించిన హద్దులు చూపించాలని వినతిపత్రాన్ని అందజేశారు. మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రమేష్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్ దాస్, ప్రభాకర్, బిట్లింగు రజినీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, కల్లెడ భూమన్న, భీమేష్, సుభాష్, అశోక్, కలీం, షాదుల్లా, బొజ్జ వెంకట రమణ, కాంగ్రెస్ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సహారంతో, ఉచిత కంటి పరీక్ష శిబిరం



**బెల్లంపల్లి, జూలై 8 (ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి లో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లం పల్లి వారి సహకారంతో **శాంభవి ఐ విజన్** సెంటర్ బెల్లంపల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి పరీక్ష శిబిరం ఏర్పా టు చేసారు. కంటి పరీక్ష నిపుణులు కొంకటి అంజయ్య ఆధ్వర్యంలో సుమారు 80 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 7 గురికి గాను శుక్లాలను గుర్తించారు. వారికి లయన్స్ ఐ హాస్పిటల్‌లో ఉచిత కంటి ఆపరేషన్ చేయించడం జరుగుతుందని క్లబ్ అధ్యక్షులు లయన్ దాసరి అరుణ సుందరి, సెక్రటరీ లయన్ ఆదర్శ్ వర్ధన్ రాజ్ తెలిపారు. ఇలాంటి సేవలకు ఎల్లప్పుడూ తాను ముందుంటానని, సహకరి స్తానని కంటి పరీక్ష నిపుణులు కొంకటి అంజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంభవి ఐవిజన్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృశ్య ప్రజల సౌకర్యం

# కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 08 (ప్రజా జ్యోతి): ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న వర్ష పరిస్థితుల దృష్ట్యా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వరద పరిస్థితులను ప్రజలకు ముందస్తుగా తెలియజేసి సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ దిశగా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రక్షణ చర్యలతో సిద్ధంగా ఉన్నామని, పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.8500844365 నెంబర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, సహాయం, ఇతర సౌకర్యాల కోసం ప్రజలు సంప్రదించవచ్చని, 24 గంటలు అందుబాటులో ఉంటామని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.

## ఫోక్సో చట్టం అవగాహనపై సమావేశం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 7 (ప్రజాజ్యోతి): జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బుధవారం ఫోక్సో చట్టంపై అవగాహన సమావేశం నిర్వహిస్తున్నట్లు డిఇఓ రామారావు తెలిపారు. స్థానిక దివ్య గార్డెన్‌లో ఈ అవగాహన సమావేశం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి మినహాయింపు లేకుండా అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విధిగా హాజరుకావాలని సూచించారు. కార్యక్రమానికి జిల్లా జడ్జి రాధిక, యూనిసెఫ్ తరపున ఈ చట్టంపై అవగాహన కల్పించడానికి డేవిడ్ రాజ్ హాజరవుతున్నట్లు తెలిపారు.

## నాణ్యమైన విద్య కోసం

### ప్రభుత్వ కళాశాలలోనే చదివించాలి:డిఐఈఓ జాదవ్ గణేష్

ఇచ్చోడ రూరల్, జులై 8, (ప్రజా జ్యోతి): విద్యార్థులకు



నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వ కళాశాలలో చ దివించాలని, తల్లి దండ్రులు అందుకు వారి పిల్లలకు ప్రోత్స హించాలని జిల్లా ఇంటర్మీడియ ట్ అధికారి (డిఐఈఓ) జాద వ్ గణేష్ అన్నారు. మంగళ వా రం ఇచ్చోడ లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ ని ఆయన సందర్శించారు. ఈ సందర్భం గా డిఐఈఓ జాదవ్ గణేష్ కు మార్ సిబ్బంది తో ప్రత్యేక స మావేశం ఏర్పాటు చేసి కాలేజీ లో ప్రవేశాలు మరిన్ని పెంచాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని దిశా నిర్దేశనం చేశా రు. ఈ కార్యక్రమం లో కాలేజీ ప్రిన్సిపాల్ శంకర్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేసిన ముగ్గురు వ్యక్తులపై కేసులు

జైనూర్, జూలై 8 (ప్రజాజ్యోతి): కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో మంగళవారం జైనూర్ పోలీసులు పట్రోలింగ్ చేస్తుండగా మూడు ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్లనుపట్టుకున్నట్లు జైనూర్ ఎస్సై రవికుమార్ తెలిపారు. ముగ్గురు వ్యక్తులను గుర్తించి వెంటనే మూడు ట్రాక్టర్లు లను ఇసుకను స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని, ఏవైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని రవికుమార్ తెలిపారు.

# యూరియా బ్లాక్ మార్కెటింగ్‌కు పోలీసుల అడ్డుకట్ట

- ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అం దిస్తున్న ఫర్టిలైజర్(యూరియా) ను అక్రమంగా తరలిస్తున్న ఐ దుగురిపై కేసు నమోదు
- ంండు వాహనాలు సీజ్
- దాదాపు 150 బ్యాగుల్లో మహా రాష్ట్రకు అక్రమంగా తరలిస్తు న్న ఫర్టిలైజర్
- ప్రభుత్వ అనుబంధ సంస్థ హాకా ఉద్యోగుల అక్రమ నిర్వాకం
- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో జులై 8, (ప్రజాజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న రైతుల ఎరువులను పోలీసులు ఎట్ట కేలకు పట్టుకున్నారు. ఎరువుల అక్రమ రవాణాకు పోలీసులు అడ్డుకట్ట వేశారు. జిల్లాలో గత కొంత కాలంగా ఖరీఫ్ సీజన్ పుంజుకోవడంతో ఎరువుల కొరత ఏర్పడడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్న తరు ణంలో వ్యాపారులు, ఉద్యోగు లు, కుమ్మక్కై ఎరువులను బ్లా క్ మార్కెట్ కు తరలించడం పట్ల పలువురు రైతులు ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పేద రైతులకు అందిస్తు న్న సబ్సిడీ పార్టీలైజర్ (యూరి యా)ను అక్రమంగా తరలిస్తు న్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. సునీల్–హాకా (హైదరాబాద్ అగ్రికల్చర్ కోఆపరేటివ్ అసో సియేషన్ )ప్రోప్రైటర్. అజయ్ – హాక ఉద్యోగి, నిఖిల్ – మహా రాష్ట్ర ఫెర్టిలైజర్ దుకాణం యజమాని, వాంకటే దిలీప్ – వాహన డ్రైవర్,చిలకలవార్ చంద్రశేఖర్ – వాహన డ్రైవర్ నాపై కేసు నమోదు చేసినట్లు డిఎస్పి తెలిపారు.ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై ఇస్తున్న ఫర్టిలైజర్ ను, తెలంగాణ రైతు లకు అమ్మకుండా, అక్రమంగా మోసపూరితంగా వ్యవహరించి బాధ్యతగల హాకా నిర్వాహకులు మహా రాష్ట్రకు అధిక ధరలకు, అధిక లాభార్జనకు అ మ్ము తున్నట్లు రైతుల ద్వారా లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు రెండు వాహనా లను సీజ్ చేసి ఐదు గురిపై కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలి పారు. బేల మండలం లో మార్కెడ్ అనుబంధ సంస్థ హైదరాబాద్ అగ్రికల్చర్ కో–ఆపరే టివ్ అసోసియేషన్ (హాకా) ప్రొ ప్రైటర్ నిందితులు సునీల్, ఉ ద్యోగి అజయ్‌లు మహారాష్ట్ర కు సంబంధించిన ఫెర్టిలైజర్ దు కాణం యజమాని నిఖిల్ తో ఒప్పందం కుదుర్చుకొని దాదా పు మూడు లక్షల విలువచేసే ఫెర్టిలైజర్ను రెండు వాహనాలలో 150 బ్యాగుల్లో యూరియా ను అక్రమంగా తరలిస్తుండగా ఆ రెండు వాహనా లను సీజ్ చేసి, వాహన డ్రైవర్లైన వాంక డే దిలీప్, చిలకలవార్ చంద్ర శేఖర్లపై, మొత్తం ఐదుగురిపై బేలా పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టి నట్టు తెలిపారు. ప్రత్యేకంగా రైతుల ద్వారా సమాచారం అం దగా త్వరితగతిన స్పందించి జైనథ్ సిఐ డి.సాయినాథ్, బేల ఎస్సై నాగనాథ్ బృందం వారిని పట్టుకోవడం జరిగిందని, ఆదిలాబాద్ డిఎస్పీ ఎస్ జీవ న్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరి శీలించి వివరాలను వెల్లడించా రు. వీరిపై సెక్షన్లు 316, 318 బిఎన్ ఎస్ ప్రకారం బేల పోలీ స్ స్టేషన్ లో కేసు నమోదు చే సినట్టు తెలిపారు. స్వాధీనం చేసుకున్న రెండు వాహనాల నంబర్లు ఎంఎచ్ 29ఎం 1958, ఎపి 01యు 5172 ఈ రెండు వాహనాలలో 150 బ్యాగుల్లో దాదాపు 67.5 క్వింటల ఫర్టిలై జర్ ను మహారాష్ట్రకు తరలిం చకుండా జిల్లా పోలీసు యంత్రాంగం అడ్డుకొని నిర్వాహకు లపై కేసు నమోదు చేసిందని తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఐపీఎస్ సూచనల మేరకు అక్రమంగా వ్యవహరి స్తున్న ప్రతి ఒక్కరిపై జిల్లా పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ సీఐ డి.సాయినాథ్, బేల ఎస్సై నాగనాథ్, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



లక్ష్మణ చాంద, జూలై 8 (ప్రజా జ్యోతి) :లక్ష్మణ చాంద మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండలంలోని 117 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్ మాజీ ఉమ్మడి జిల్లా నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య, నాయకులు అడ్వాల రమేష్, తాజా మాజీ సర్పంచులు సురకంటి ముత్యం రెడ్డి, అడిచర్ల రవి, జీవన్ రెడ్డి, నాయకులు శ్రీధర్ రెడ్డి, లింగాగౌడ్, లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీలు రాజేశ్వర్, పోశెట్టి పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ, కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి

ఆదిలాబాద్ బ్యూరో, జులై 8, (ప్రజా జ్యోతి): తిరుమల తిరుపతి శ్రీ వెంకటే శ్వర స్వామివారిని తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, కమిషన్ స భ్యురాలు కుస్రం నీలాదేవి మంగళవారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో దర్శించుకోని మొ క్కులు తీర్చుకున్నారు. అనంతరం రంగనాయకుల ఆలయ మండపంలో వేదాశీర్వచనం అందించగా ఆలయ పండి తులు రాష్ట్ర ఎస్సి,ఎస్టీ, కమిషన్ సభ్యురాలు నీలాదేవి కి, అధి కారులు స్వామి వారి తీర్థ ప్ర సాదాలు అందజేశారు. తిరు మల శ్రీ వెంకటేశ్వర స్వామి వా రిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఈ సంద ర్భంగా నీలాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో పెందూర్ లక్ష్మ ణ్ రావు, మహేందర్ రెడ్డి, సాయి కృష్ణ, తదితరులు పాల్గొ న్నారు.



# యువతిని వేధిస్తున్న డాక్టర్‌పై కేసు నమోదు

### ఇచ్చోడలో ఇదివరకే ఒకసారి కేసు నమో దు అరెస్టు అయిన డాక్టర్

### ఇచ్చోడ సీఐ బండారి రాజు

ఇచ్చోడ రూరల్ జులై 8, (ప్రజా జ్యోతి): ఇచ్చోడ మండల కేంద్రంలో ఓ యువతిని వేదిస్తున్న డాక్టర్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి నట్లు ఇచ్చోడ సిఐ బండారి రాజు తెలిపారు. సయ్యద్ ఆసి మ్ (తండ్రి: సయ్యద్ లతీఫ్), వయస్సు: 41 సం., వృత్తి: ఆర్ ఐఎంఎస్ ఆదిలాబాద్‌లో మె డికల్ ఆఫీసర్, నివాసం: ఇంటి నెం. 5-78/22, బైల్ బజార్, ఇచ్చోడ గ్రామం, మండలం ఆదిలాబాద్ జిల్లాలోని ఇ చ్చోడ మండలంలో ఓ యువ తిని నిరంతరం వేధింపులకు గురిచేస్తున్న యువకుడిపై పో లీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలి తండ్రి షేక్ అబ్దు ల్ రెహమాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ చర్య తీసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరా ల ప్రకారం, ఇచ్చోడలోని



టీచ ర్స్ కాలనీకి చెందిన షేక్ అబ్దు ల్ రెహమాన్ (52) తన కుమా ర్తె ను నిందితుడు సయ్యద్ ఆసిమ్ (45) అనే వ్యక్తి గత నాలుగు నెలలుగా వేధిస్తు న్నాడని ఫిర్యాదు చేశారు. ఆసి మ్ అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నా డని పేర్కొన్నారు.అబ్దుల్ రెహమాన్ గతంలో కూడా పో లీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశా రని, అప్పుడు కేసు కూడా న మోదైందని తెలిపారు. అయి నప్పటికీ, సయ్యద్ ఆసిమ్ ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాలేదని, గత 12 రోజులుగా అతను తన కుమార్తెను నిరం తరం వెంబడిస్తూ, తమ బం ధువులు, పొరుగువారు, గ్రామస్తుల ముందు తన కుమార్తెను పెళ్లి చేసుకుంటానని బహిరం గంగా ప్రకటిస్తున్నాడని ఫిర్యా దులో పేర్కొన్నారు.ఈ చర్యల వల్ల తమ కుటుంబ ప్రతిష్టకు భంగం వాటిల్లుతోందని, తమ కుమార్తెకు పెళ్లి సంబంధాలు కూడా రావడం లేదని అబ్దుల్ రెహమాన్ ఆవేదన వ్యక్తం చే శారు. సయ్యద్ ఆసిమ్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకోవా లని ఆయన పోలీసులను కోరారు.ఈ ఫిర్యాదులోని అం శాల ఆధారంగా, పోలీసులు క్రైమ్ నంబర్ 219/2025 కింద భారతీయ న్యాయ సం హిత (బి ఎన్ఎస్)లోని సెక్షన్లు 74, 79 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఇచ్చోడ సీఐ బండా రి రాజు తెలిపారు.

# పని గంటల పెంపు మేడే పోరాట ఫలాన్ని పాతి పెట్టడమే

- కార్మిక అదనపు శ్రమ దోపిడీని చట్టబద్ధం చేసే కార్మికజీవోలను ఉప సంహరించుకోవాలి
- సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జగన్ సింగ్



**ఆదిలాబాద్ బ్యూరో జులై 8 (ప్రజా జ్యోతి):** పని గంటల పెంపు మేడే పో రాట బలాన్ని పాతి పెట్టడమే నని కార్మిక అదనపు శ్రమ దోపి డిని చట్టబద్ధం చేసే కార్మిక జీ వోలను తక్షణమే ఉపసంహ రించు కోవాలని సిపిఐ (ఎంఎ ల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జగన్ సింగ్ డి మాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకరుల తో మాట్లాడుతూ కేంద్ర ప్రభు త్వం 29 లేబర్ చట్టాలను, 4 లేబర్ కోడ్ లుగా కుదించి, కా ర్మిక హక్కుల మీద దాడికి రం గం సిద్ధం చేసిందని, కార్పోరేట్ వర్గాల, పెట్టుబడి దారుల లా భాల కోసం వేతన జీవుల శ్రమను అదనంగా దోచు కోవడా నికి సంకల్పించిన విధానమని, దానిని అనుసరిస్తూ బీజేపీ బా టలో తెలంగాణా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం, ఆంధ్రాలోని టీడీపీ చంద్రబాబు ప్రభుత్వం, గుజరాత్ లో బీజేపీ ప్రభుత్వం పని గంటలను 10 గంటలు గా మారుస్తూ జీవోలు తీసుకురా వడం కార్మిక వ్యతిరేక చర్య అని ఆరోపించారు. కార్పోరేట్ వర్గాల, పెట్టుబడి దారీ వర్గాల లాభాల దాహం తీర్చడానికి వారితో కుమ్మక్కై చేసిన చర్య అని, దీనిని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) తీ వ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఆ జీవోను వెనకకు తీసుకోవా లని డిమాండ్ చేశారు. దేశంలో ఇప్పటికే కార్మికుల నిజ వే తనాలు తగ్గి పోతున్నాయని, కార్పోరేట్ వర్గాలకు లాభాల శాతం ఇబ్బడి ముబ్బడిగా పె రుగుతు న్నాయని అన్నారు. ఇలాంటి స్థితిలో కార్మికుల వేత నాలు పెంచడం, పని భారం తగ్గించడం చేయాలి కానీ, కార్పో రేట్, పారిశ్రామిక వర్గాలకు మ రింత లాభాలు కలిగించడం కోసం, కార్మికులు, వేతన జీవుల శ్రమను అదనంగా దోచి పెట్టడానికి ఈ ప్రభుత్వాలు పూను కుంటున్నాయని విమర్శించారు. ఇది శ్రమ దోపిడీ విధానం అని, పని భారం పెంచేవిధానం అని ఆరోపించారు. 8 గంటల ప ని విధానం సాధించుకున్న మే డే పోరాట స్ఫూర్తిని దెబ్బతీసే దోపిడీ పద్ధతిని ప్రతీ ఒక్కరూ ఎదురిం చాల్సిన అవసరం ఉందని పిలుపు నిచ్చారు.

# సార్వత్రిక సమ్మెకు తుడుం దెబ్బ మద్దతు

*రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్*



**ఆదిలాబాద్ బ్యూరో జులై 8, (ప్రజాజ్యోతి):** ఈనెల 9న నేడు దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు నిర్వహించ నున్న సార్వత్రిక సమ్మెకు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ సం పూర్ణ మద్దతును ప్రకటించింది. కార్మిక సం ఘాలు చేస్తున్న స మ్మెకు తాము సంపూర్ణ మద్ద తును ఇస్తున్నామని వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గోడెం గణేష్ తెలిపారు. మంగళవారం ఆది వాసి హక్కుల పోరాట తుడుం దెబ్బ రగల్ జెండా కమిటీ ఆ ధ్వర్యంలో ఇంద్రవెల్లి మండల కేంద్రంలో సమవేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తు డుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ గోడం గణేష్ మాట్లాడు తూ ఈ నెల 9 న జరిగె దేశ వ్యాపిత సర్వత్రిక సమ్మె కు కార్మిక సంఘాలు పిలుపుని వ్వడం జరిగిందని,ఈ సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు, కార్మికు లు, కర్షకులు, మేధావులు, బుద్ధి జీవులు, ఆదివాసీలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం 100 సంవత్సరాలకు పైగా కార్మికులు పోరాడి సాధించు కున్న 44 కార్మిక చట్టాలను కుదిం చి 4 కోడ్‌లుగా తీసుకు రావడం జరుగుతుందని, కార్మికుల హక్కులను కాలేరాసే ఈ 4 కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9 తారీకున కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు ఈ సమ్మె ను చేప ట్టడం జరుగుతుందని అన్నా రు. ఈ సమ్మె లో దేశం అన్ని రంగాల్లో పని చేస్తున్న కార్మికు లందరూ పాల్గొంటు న్నారని, దేశవ్యాప్త సమ్మెకు అన్ని వర్గా ల ప్రజలు, ప్రజా స్వామీక వాదులు, విద్యార్థులు, యువజనలు, కార్మిక, కర్షక వర్గాల ప్ర జలు, మహిళలు, అధిక సం ఖ్యలో పాల్గొని దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆదివాసి హక్కుల పోరా ట సమితి (తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ తరపున విజ్ఞప్తి చేశా రు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ తో పాటు నాయ కులు తొడసం నాగారావు రగ ల్ జెండా అధ్యక్షులు, కుమ్రచం ద్రకళా రఘురాం మాజీ జడ్పీటిసి సభ్యులు సిరికొండ, పెం దూర్ అమృత్ మాజీ మండల అధ్యక్షుడు సిరికొండ,పేందూరు మాణిక్ రావు మాజీ సర్పంచ్, గేడం భరత్ జిల్లా ఉపాధ్యక్షు డు, జుగ్నక్ భరత్ తుడుందె బ్బ ఇంద్రవెల్లి మండల గౌరవ అధ్యక్షుడు,సోయం మూరహరి, మండల ప్రధాన కార్యదర్శి తది తరులు పాల్గొన్నారు.

# మీ కోసమే పోలీస్ అవగాహన కార్యక్రమం

**శాంతి భద్రతలే మా ప్రథమ కర్తవ్యం**
**సమస్యల సానుకూలంగా సాగండి**
**ఆత్మహత్యలు వద్దు ఆలోచనే ముద్దు**
**ఆన్లైన్ అన్ని మోసాలే**
**అందరూ కలిసిమెలిసి జీవనం సాగించండి**
**మత్తుకు దూరంగా ఉండాలి**
**సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు**
**సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్**





**బోథ్,జూలై 8 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో మంగళ వారం మీకోసం పోలీస్ అనే కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాలతో బోథ్ పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా బోథ్ సర్కిల్ స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ లు మాట్లాడుతూ మీకోసం పోలీస్ కార్యక్రమం ప్రజలకు మరింత చేరువ చేయడానికే నని పేర్కొన్నారు. అలాగే పలు అంశాలపై గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా భూ తగాదాల విషయమై సమస్యలను, మత్తు మాదకద్రవ్యాలు వల్ల నష్టాలు, మద్యం సేవించడం వల్ల జీవితంలో ఎదుర్కొనే ఒడిదుడుకులు, సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలు వీటి పైన గ్రామస్తులకు వివరిస్తూ తగు జాగ్రత్తలను సూచించారు. ముఖ్యంగా మానసికంగా ప్రతి సమస్య ఎదుర్కోవాలని, ఆత్మహత్యలే పరిష్కారం ఒకటే జీవితానికి కాదని, ఆలోచనతో ముందుకు సాగాలని తెలిపారు. ఎక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరిగిన తమకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మద్యం సేవించి ఇతరులకు కలిగించవద్దని, చెప్పారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కష్టపడి పని చేసుకొని బ్రతకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే ఎంత వారినైనా శిక్షించడానికి పోలీస్ వ్యవస్థ ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పెద్దలు పోలీస్ సిబ్బంది, యువత, తదితరులు పాల్గొన్నారు.

# పుప్పాల విధుశ్రీ జ్ఞాపకార్థం సాయి భోజన్

*బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ*




**బెల్లంపల్లి, జూలై 8(ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో దాతలు పుప్పాల రాజేష్ అనిత సహకారంతో వారి కూతురు విధుశ్రీ జ్ఞాపకార్ధంగా మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ దాతల సహ కారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు . ఆస్పత్రిలోని గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నా ర్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయిభోజన్ అన్నదాన కార్యక్రమాన్ని విని యోగించు కున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞ తలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కా రంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థా పకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపు నిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగు తుందని, మాన వ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచి ంచారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, సేవకులు పోతురాజుల తిరుపతి, పులగం అంజి, కోడిప్యాక రాజేష్, అవునురి తిరుపతి, దాతలు పుప్పాల రాజేష్ అనిత పాల్గొన్నారు..

# ఆకుపచ్చ తెలంగాణ కోసం కృషి చేద్దాం

*మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్*



**జైనూర్, జులై 8 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మొక్కలు నాటి ఆకు పచ్చ తెలంగాణ రాష్ట్రం కోసం కలిసి కట్టుగా కృషి చేద్దామని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళ వారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో 500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల సంరక్షణ తోనే మానవాళి ముడిపడి ఉందని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించుకోవాలన్నారు.ఆడపడుచులు ఇంటి ఆవరణలో రెండేసి మొక్కలు నాటి పచ్చదనం కోసం భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుధాకర్ రెడ్డి, ఎంపీఓ మోహన్, మాజీ వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పంద్ర షేకు, ఆత్రం భుజంగరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ముఖీద్, యువ నాయకులు మెస్రం అంబాజీరావు. కాంగ్రెస్ పార్టీ టౌన్ యూత్ అధ్యక్షులు షేక్ ఇస్లాం, నాయకులు కనక గంగారం, ఆత్రం దత్తు, రాథోడ్ రాందాస్,తుమ్రం కొటేష్, ఈ జీ ఎస్ ఏపిఓ నగేష్. ఈ సీ అంకుష్,సాంకేతిక సహాయకులు రాజలింగు, సురేందర్ గౌడు, ఎఫ్ ఏ ఆత్రం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 08 (ప్రజా జ్యోతి)** కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తా ఉన్నది వాటి వల్ల అనేకమంది బడుగు బలహీన దళిత బహుజన వర్గాలకు చెందిన కార్మికుల ప్రజల హక్కులు కళారస్తు ప్రభుత్వ రంగ సంస్థల న్నింటినీ ప్రైవేటుపరం చేస్తు భవిష్యత్తులో ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు పొందే దళిత బహుజనలు ప్రభుత్వ రంగం అంతా ప్రైవేటుపరం అయినాక ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు రిజర్వేషన్ ద్వారా పొందే పరిస్థితి ఉండదు కాబట్టి ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ అమలు చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డిమాండ్ చేస్తుందన్నారు . అలాగే నిత్యవసర వస్తువుల ధరలు ఇష్టారాజ్యంగా పెంచడం వల్ల అనేకమంది పేద ప్రజలు మూడు పూటలా అన్నం తినలేని పరిస్థితి ఉంది . ఇలాంటి అనేక సమస్యల మీద దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతున్నది అందులో మన కెవిపిఎస్ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలి .కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చే ఈ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశవ్యాప్తంగా ప్రజలందరి మీద అనేక భారాలు పడే పరిస్థితి ఉంది కాబట్టి దేశ ప్రజలందరి కోసం మనం ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## పెళ్లి చేసుకుంటా అని మోసం చెసిన యువకుడు

### న్యాయం కోసం ఇంటి ముందు కూర్చున యువతి



**బెల్లంపల్లి, జూలై 8(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాబీ తాండూర్ మండలం మాదారం పోచంపల్లి గ్రామం లో ప్రియుడి ఇంటి ముందు బైఠాయించిన ప్రేయసి.బోరెం శ్వేత , వయసు 24 సంవత్సరాలు తండ్రి బోరెం శంకర్ నివాసం పోచంపల్లి అను యువతి అదే గ్రామానికి చెందిన గొర్లపల్లి కళ్యాణ్ తండ్రి బుచ్చయ్య వయస్సు 28 సంవత్సరాలు అను వ్యక్తితో గత 7 ఏళ్లుగా ప్రేమ వ్యవహారం నడిపి పెళ్ళి చేసుకో అని అంటే నేను నిన్ను చేసుకోను కళ్యాణ్ శ్వేత తో చెప్పడం జరిగింది.శ్వేత ఈ విషయాన్ని ఊరు పెద్ద మనుషుల దగ్గరికి వెళ్లి చెప్పగా వారు కూడా కళ్యాణ్ ను పిలిచి మందలించగా వారితో దురుసు మాట్లాడాడు పెళ్లి చేసుకొనని తేల్చి చెప్పాడు పోలీస్ స్టేషన్ లొ కూడా కంప్లీట్ ఇచ్చారు శ్వేత చివరికి కళ్యాణ్ ఇంటి ముందట న్యాయ పోరాటనికి దిగింది ఆమె మీడియా తో మాట్లాడుతూ కళ్యాణ్ నేను పది సంవత్సరాలనుండి నుండి ప్రేమించుకున్నాము చివరికి పెళ్లిచేసుకుందాం అంటే నన్ను చంపుతా అని బెదిరిస్తున్నందు కాబట్టి దయచేసి నేను అతని ద్వారా పెళ్లి చేపించగలరని కోరుకుంటున్నాను అని చెప్పారు దయసేసి నాకు న్యాయం చేయగలరు అని తెలిపారు.

## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**కడెం,జులై 8 (ప్రజా జ్యోతి):** పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని, అందులో భాగంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచు కొని ప్రజా ప్రభుత్వం మారు మూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రా లను నెలకొల్పోతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళ వారం కడెం మండల కేంద్రం లోని రైతు వేదిక భవనంలో కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంతో పాటు మా సాయిపేట గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన వైద్యం అందిం చాలనే లక్ష్యంతో పల్లెలో దవాఖానా లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. పంట పొలాలలో పని చేసే రైతన్నలు వర్షాలు కురి సే సమయంలో చెనుల్లోకి వెళ్లో దని సూచించారు. ప్రజా ప్రభు త్వం ఏడాదిన్నర కాలంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా రా ష్ట్ర ప్రభుత్వ పని చేస్తుందని, ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వారి చిత్రపటా నికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొ న్నారు.

## ప్రకృతి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

- ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి
- ఉద్యమంల వన మహోత్సవాన్ని నిర్వహించండి
- జిల్లా కలెక్టర్ రాజర్శి షా




**బోథ్, జూలై 8 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఉద్యమంలో చేపట్టాలని ఆదిలా బాద్ జిల్లా కలెక్టర్ రాజర్శి షా పిలుపునిచ్చారు. బోథ్ మండల కేం ద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి మంగళవారం రాజర్శి షా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, ఫారెస్ట్, రెవెన్యూ, పంచాయితీ, డి ఆర్ డి ఏ, ఐకెపి అధికా రులతో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలకు కళాశాలకు కావ లసిన మొక్కల న్నింటిని సరఫరా చేయవలసిందిగా సంబంధిత అధికా రులకు ఆదేశిం చారు. ముఖ్యంగా కళాశాల ఆవరణలో పెంచుతున్న కిచెన్ గార్డెన్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, కిచెన్ గార్డెన్ పెంపకం వల్ల విద్యార్థులకు వ్యవసాయ సామర్థ్యాలు మెరుగు పడతాయని భవిష్యత్తులో ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసిన ప్రిన్సిపల్, కళాశాల సిబ్బందిని అభినందించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మండల తహసిల్దార్ సుభాష్ చందర్, మండల అభివృద్ధి అధికారి రమేష్, వ్యవసాయ విస్తారణ అధికారి రవితేజ, ఎఫ్ఆర్వో ప్రణయ్, ఐకెపి ఎపిఎం మాధవ్, డిఆర్డిఏ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో నిషేధిత పురుగుల మందుల విక్రయం

- ఒకరి అరెస్ట్, రిమాండ్
- గుడి హత్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
- 30 బాటిళ్లు స్వాధీనం
- ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్







**ఆదిలాబాద్ బ్యూరో జులై 8, (ప్రజా జ్యోతి):** తెలంగాణలో నిషేదితమైన పురుగుల మందులను విక్ర యిస్తున్న ఒక వ్యక్తిని గుడి హ త్నూర్ పోలీసులు రెడ్‌హ్యాం డెడ్‌గా పట్టు కున్నారు. సీతా గొందికి చెందిన వ్యవసాయ వి స్తరణాధికారి లక్కపతి శ్రీధర్ ఫిర్యాదు మేరకు, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపిఎస్ తెలిపిన వివరాల ప్రకారం జూలై 6న మధ్యాహ్నం సీతాగొంది గ్రామానికి చెందిన నిందితుడు బట్టూవార్ వినోద్ అనే వ్యక్తి అమాయక రైతులకు తెలంగాణలో నిషేధించిన "రౌండప్" అనే పురుగుల మందును విక్ర యిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం గుడిహత్నూర్ పో లీసులు అందుకున్నారు. అనం తరం, పోలీ సులు ఫిర్యాదు దారుడితో కలిసి వినోద్ ఇంటి కి చేరుకొని, నిషేధిత పురుగుల మందు "రౌం డప్" సీసాలను విక్రయిస్తుండగా రెడ్ హ్యాండె డ్‌గా పట్టుకున్నారు. విచారణలో, నిందితుడు తనను తాను బట్టూవార్ వినోద్ (46), వృత్తి వ్యాపారం, సీతాగొండి నివా సిగా గుర్తించాడు. ఈ నేరాన్ని అంగీకరిస్తూ, మహా రాష్ట్ర బోరి గ్రామం నుండి తక్కువ ధరకు నిషేధిత రౌండప్ పురుగుల మందు సీసాలను కొను గోలు చేసి, సొంత లాభం కోసం తెలంగాణ రాష్ట్రంలోని బెలాకు అధిక ధరకు రవా ణా చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఇతని వద్దనుండి పోలీసులు 30 రౌండప్ (గ్లైఫోసేట్ 41% ఎ స్ఎల్) 1 లీటర్ పురుగుల మందు సీసాలను స్వాధీనం చేసుకు న్నారు. ఒక్కో సీసా విలువ రూ. 795 కాగా, స్వాధీనం చేసుకున్న మొత్తం విలువ రూ.23,850. వ్యవసాయ విస్తరణాధికారి కేసునమోదుకై పోలీస్ స్టేషన్‌కు వచ్చి, నింది తుడిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. పైన పేర్కొన్న ఫిర్యాదు ఆధారంగా, పోలీసులు క్రైమ్ నంబర్ 13 8/2025 కింద భారతీయ న్యా య సంహిత (బి ఎన్ ఎస్) సెక్ష న్ 318(4), పురుగుల మందుల చట్టం సెక్షన్ 29(i)(డి) కింద కేసు నమోదు చేశారు. ఎఫ్ఐ ఆర్ జారీ చేసి కోర్టుకు పంపగా ఇతనికి 14 రోజుల జ్యుడీషి యల్ రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు. నిషేధిత మందులను అమ్మినా, కలిగి ఉన్నా వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విపత్తుల నుండి ప్రజారక్షణకు చర్యలు

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 08 (ప్రజా జ్యోతి ):** ప్రకృతి వైపరీత్యాలనుండి ప్రజల రక్షణకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదా యంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర విభక్తుల నిర్వహణ శాఖ ద్వారా 5 లక్షల రూపాయల వ్యయంతో సమకూర్చిన 4 సీట్లతో కూడిన బోటు, 50 లైఫ్ జాకెట్లు, 20 రబ్బర్ ట్యూబులు, 1 కోత యంత్రం లను జిల్లా ఎస్.పి. సుభాష్ కాంతిలాల్, సమగ్ర గిరిజనా భివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా శాసన మండలి సభ్యులు దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్ లతో కలిసి పరిశీలించి పోలీస్ అగ్నిమాపక శాఖలకు





అందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలు సంబంధించినప్పుడు ఏర్పడే వరదలు, విపత్తుల సమయంలో ప్రజలను రక్షించేందుకు, ఆస్తులు నష్టపోకుండా సత్వరమే రెస్క్యూ సేవలు అందించేందుకు ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పోలీస్, అగ్నిమాపక శాఖలలో 15 మందితో కూడిన శిక్షణ పొందిన సిబ్బంది ఉన్నారని, ఇదివరకు విభక్తి సంభవించినప్పుడు మంచిర్యాల నుండి వచ్చేవారని, ఇప్పుడు జిల్లాలో విపత్తు సంభవించి నప్పుడు సత్వరమే చేరుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు జిల్లా ఎస్. పి. మాట్లాడుతూ జిల్లాలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ డివిజన్ల వారీగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వరదలు సంభవించినప్పుడు ప్రజలను రక్షించేందుకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ, పోలీస్ అగ్నిమాపక శాఖలు సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి

**ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కుష్బు గుప్తా**

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 08 (ప్రజాజ్యోతి ):** ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటిడిఎ పిఓ కుష్బు గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బాలురు గిరిజన ఆశ్రమ పాఠశాలను పిఓ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య వైద్యం భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు సందర్భంగా పిఓ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని సూచించారు సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబల కుండా వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు ప్రతిరోజు వంటగది స్టోర్ రూమ్, తాగునీరు మరుగుదొడ్లు



శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి ప్రతి విద్యార్థికి చదవడం రాయడం తప్పని సరిగా రావాలని ఉపాధ్యా యులకు సూచించారు కార్యక్రమాలలో పాఠ శాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆనందంగా గోరింటాకు పండుగా

**బెల్లంపల్లి,జూలై 8 (ప్రజాజ్యోతి):** ఆషాడ మాసంలో పురాతన కాలం నుండి సహజంగా మహిళలు గోరింటాకు పండగను ఒక వేడుకగా జరుపుకునే సంస్కృతి మన తెలంగాణ రాష్ట్రంలో ఆనవాయితీగా వస్తుంది. కనీసం ఆషాడ మాసంలో ఒక్కసారైనా గోరింటాకు పెట్టుకోవాలని ప్రతి మహిళ ఆలోచిస్తుంది.అషాడ మాసంలో గోరింటాకు పండగను తెలంగాణలో మహిళలందరూ ఆనందంగా జరుపుకోవడం జరుగుతుంది.అందులో భాగంగా నస్పూర్ లోని షిర్కే సింగరేణి కాలనీలో ఆషాడ మాసం గోరింటాకు వేడుకను ఘనంగా కాలనీ మహిళలు జరుపుకున్నారు.ఈ వేడుకలో మహిళలు ఎంతో ఉత్సాహంతో పాల్గొని ఇది ఆనవాయితీగా వస్తున్న మహిళలకు ఉన్న పండగలలో ఇది ఒక గొప్ప పండుగలా మహిళలు వర్ణించడం జరిగింది. గోరింటాకు వేడుకని జరుపుకోవడం మాకు ఎంతో ఇష్టమని దేవతల తరం నుండి ఈ సంస్కృతి కొనసాగుతుందని మన సంస్కృతి సాంప్రదా యాలను నిత్యం అనునిత్యం పాటిస్తూ ఈ పండగను గొప్ప వేడుకగా ప్రతి సంవత్సరం జరుపుకుంటామని అన్నారు. ఈ వేడుకలో రాగశ్రీ, భవాని,శ్రుతి, స్వరూప, వర్షిని, సుమ,రజిత,భాగ్య, వర్షిని,మధులత,రాణి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





# అంజన్న సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే నల్లల ఓదెలు..

**మందమర్రి , జూలై 8 ( ప్రజాజ్యోతి):** తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్ లోని పలు ఆసుపత్రులలో చికిత్స పొంది ఆరోగ్యంతో తన గృహానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లల ఓదెలు మంగళవారం కోరేగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లల ఓదెలు మాట్లాడుతూ సుమారు ఐదు నెలల పాటు ఆసుపత్రిలో చికిత్స అందుకున్న ఆయన ఆరోగ్యంగా తిరిగి రావడంలో భగవంతుడి ఆశీస్సులు ప్రజల దీవెనలు ఉన్నాయి అని అలాగే ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తనను బిడ్డల భావించి అందించిన సేవలు మరువలేనివి అని అన్నారు. తను కోలుకోవాలని తన కుటుంబ సభ్యుల మాదిరిగా నాయకులు కార్యకర్తలు తన స్నేహితులు హితులు అభిమానులు భగవంతుని ప్రార్థించారని అన్నారు. కోరేగట్టు ఆంజనేయ స్వామికి వేటూరి సత్యనారాయణ మొక్కులు మొక్కరు అని అందులో భాగంగా మంగళవారం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసినట్లు



భగవంతుని ఆశీస్సులతో ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. అయినా వెంట సత్యనారాయణ, నారా లింగన్న, ముంజం నర్సయ్య, జెర్రీగల రవి, బండారు సత్యనారాయణ, వాసాల శంకర్, సంగీ సది సంతోష్, రవి, అగునూరి పోషం, తుంగపిండి శంకర్ తదితరులు ఉన్నారు..

# పోలీసు విధులను అడ్డగించిన నలుగురి అరెస్టు

- చట్ట వ్యతిరేకంగా జాతీయ ర హదారిపై వాహనాలను ఆపి, పోలీసు విధులకు ఆటంకం
- నేరడిగొండలో జాతీయ రహ దారి దిగ్బంధనం, పోలీసులపై దాడి 9 మంది పై కేసు నమో దు
- గత నెల 27 న నేరేడిగొండలో రోడ్డుపై బైఠాయించి పోలీసు వి ధులను ఆటంకపరిచిన తొమ్మి ది మందిపై కేసు నమోదు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో జులై 8, (ప్రజా జ్యోతి):** పోలీసు విధులను అడ్డగించిన నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్ పీ అఖిల్ మహాజన్ తెలిపారు. చట్ట వ్యతిరేకంగా జాతీయ రహదా రిపై వాహనాలను ఆపి పోలీసు విధులకు ఆటంక పరి చిన వ్యక్తులు పోలీసులతో దు రుసుగా ప్రవర్తించి చట్ట వ్యతి రేక కార్యకలాపాలకు పాల్ప డ్డారని,నేరడిగొండలో జాతీయ రహదారి దిగ్బంధం చేసి పోలీ సులపై దాడి చేసిన 9 మందిపై ఈ కేసు నమోదు చేసినట్లు ఆ యన పేర్కొన్నారు. గత నెల 27న నేరడిగొండ మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి పో లీసు విధులను ఆటంక పరిచా రని 9 మందిపై కేసు నమోదు చేసి నలుగురిని అరెస్టు చేసి రి మాండ్ కు తరలించినట్లు ఆ యన పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా మామడ మండలం గాయిద్ పల్లి గ్రామానికి చెంది న జాదవ్ ప్రేమ్‌సింగ్, ఇందల్ ఇస్లావత్, బ్రహ్మావత్ అరవింద్, జాదవ్ లక్ష్మణ్, లు గత నెల 26న ఆదిలాబాద్ జిల్లాలోని నేరడిగొండ మండలంలో జాతీ య రహదారి 44 పై రాస్తారోకో నిర్వహించి, పోలీసులపై దాడి చేసిన ఘటనలో ఈ కేసు నమోదైంది. ఈ ఘటనలో నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసి మంగళవారం రిమాండ్ కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్ ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశా రు. ఈ ఘటనలో ఇద్దరు పోలీ సులు గాయపడ్డారని, నేరడి గొండ పోలీస్ స్టేషన్‌లో అసిస్టెం ట్ సబ్-ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ)గా పనిచేస్తున్న ఎం. రామకృష్ణ (ఏఎస్ ఐ-4259) ఇచ్చిన ఫి ర్యాదు మేరకు పోలీసులు వివ రాలు వెల్లడించారు. జూన్ 26, 2025న రాత్రి 08:45 గంటల సమయంలో ఏ ఎస్ ఐ రామ కృష్ణ, కానిస్టేబుల్ జి. సంతోష్ (పిసి-3318)తో కలిసి నేరడి గొండలోని జాతీయ 44 రోడ్డుపై స్థానిక పెట్రోలింగ్ నిర్వహిస్తు న్నారు. అదే సమయంలో, నీలి మ దాబా సమీపంలో, నిర్మల్ జిల్లా మామడ మండలం,గాయిద్ పల్లి గ్రామానికి చెందిన కాలా బాయి, ప్రేమ్ సింగ్, మరి కొందరు స్త్రీ, పురుషులు రెండు ఐషర్ వాహనాలలో వచ్చారు. వారి గ్రామానికి చెందిన అదే సుజాత (భర్త: నటరాజ్, వ యస్సు: 26 సం.) అనే మ హిళను ఆమె భర్త, బంధువు లు వేధింపులతో చంపారన్న ఆరోపణపై వారు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి, అల్లర్లు సృష్టించారు. తక్షణమే ఏఎస్ఐ రామకృష్ణ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని, 44 రోడ్డు దిగ్బంధనాన్ని ఆపడా నికి ప్రయత్నించారు. దీనివల్ల సాధారణ ప్రజలకు తీవ్ర అంత రాయం ఏర్పడింది.ఫిర్యాదు దారుడు, ఇతర పోలీసు సి బ్బంది వారిని సముదాయించ డానికి ప్రయత్నించినప్పటికీ, వారు పోలీసుల సూచనలను పాటించలేదు వారి విధులను అడ్డుకున్నారు. ఈ క్రమంలో, వారిలో కొందరు పోలీసుల చు ట్టూ చేరి, కర్రలతో ఏఎస్ ఐ రా మకృష్ణ, కానిస్టేబుల్ జి. సంతోష్ పై దాడి చేసి గాయపరిచా రు. ఘటనను వీడియో రికార్డు చేస్తుండగా పిసి-3318 జి. సం తోష్ మొబైల్ ఫోన్‌ను కూడా ధ్వంసం చేశారు.పోలీసులను చంపేస్తామని బెదిరించారు. ఫిర్యాదుదారుడు గాయప డ్డారు. ఈ ఫిర్యాదులోని అంశాల ఆధారంగా, పోలీసులు క్రై మ్ నంబర్ 133/2025 కింద భారతీయ న్యాయ సంహిత (BNS)లోని సెక్షన్లు 127(2), 132, 121(1), 351(3) రెడ్ విత్ 3(5) కింద కేసు నమోదు చేశారు. సంబంధిత అధికా రు లకు సమాచారం అందించి, ఎఫ్ఐఆర్ కాపీని జారీ చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఈరోజు నలుగురు ముద్దాయిలను ఉట్నూర్ కోర్ట్ నందు ప్రవేశపెట్టగా 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలి పారు. చట్టం వ్యతిరేక కార్యక్ర మాలు పోలీసు విధులను ఆ టంకపరిచేలా ఎలాంటి కార్యక్ర మాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.